# SRI A.S.N.M GOVERNMENT COLLEGE (A), PALAKOL. W.G.DT

## National Gender Campaign- Nayi Chetna 3.0

### PAPER CLIPPINGS

సాక్షి

## బాలికల విద్యపై అవగాహన



ఏఎస్ఎన్ఎం కళాశాలలో శ్యామ్ సుందర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: కుటుంబంలో స్త్రీ విద్యావంతురాలైతే ఆ కుటుంబం అంతా విద్యావంతులే అవుతారని సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పి.శ్యామ్‌సుందర్ అన్నారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం తెలుగు, ఇంగ్లిష్, కంప్యూటర్ సైన్స్ వారి సహకారంతో నేషనల్ జెండర్ క్యాంపెయిన్ నయి చేతన్ 3.0లో భాగంగా బాలికల విద్యపై అవగాహనా సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాజంలో చదువుతోపాటు, పౌష్టికాహారాన్ని అందించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. అలాగే నేటి సమాజంలో జరిగే అరాచకాలను దృష్టిలో పెట్టుకుని గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ భద్రాచలం, అధ్యాపకులు ఎన్. దినకరన్, జీడీ శ్రీనివాస్, సీహెచ్ రవికుమార్ పాల్గొన్నారు.

### సేవ్ వాటర్ సేవ్ లైఫ్‌పై అవగాహన

ఏఎస్ఎన్ఎం కళాశాలలో మంగళవారం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సేవ్ వాటర్ సేవ్ లైఫ్ అనే అంశంపై అవగాహన కల్పించారు. నీటి సంరక్షణ ఉపయోగాలను వివరించారు.

/12/2024 | West Godavari(Narasapuram) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

**పాలకొల్లు :** సృష్టికి మూలం స్త్రీ, ఆ స్త్రీ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం మొత్తం విద్యావంతురాలవుతారని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్యాంసుందర్ వివరించారు. పాలకొల్లు ఎంఎంకెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం వారు తెలుగు, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ వారి సహకారంతో నేషనల్ జెండర్ క్యాంపెయిన్ చేతన 3.0లో భాగంగా బాలికల విద్యపై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆడపిల్లలను సమాజంలో చదువుకోవడానికి ప్రోత్సాహాన్ని, పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు అందించాలని కోరారు. ఐక్యు ఎసి కోఆర్డినేటర్ భద్రాచలం, ఆంగ్ల విభాగం వారు ఎన్ఎన్విడి దినకరన్ పాల్గొన్నారు.

Date: 2024-12-04, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

## Awareness Program on Girl child Education; 03-12-2024

సాక్షి

# బాల్య వివాహాలపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: ప్రతి అమ్మాయీ వారికున్న హక్కుల గురించి తెలుసుకోవాలని ఆయుర్వేద వైద్యురాలు జీడీఎన్ మల్లేశ్వరి అన్నారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం లో బోటనీ, జంతు శాస్త్ర విభాగం సహకారంతో నేషనల్ జెండర్ క్యాంపెయిన్ చేతన్ 3.0లో భాగంగా చైల్డ్ మ్యారేజెస్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయుష్ డాక్టర్ ఎన్.గిరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

12/12/2024 | West Godavari(Narasapuram) |
Page : 5
Source : https://epaper.sakshi.com/

**Awareness Program on child Marriages: 11-12-2024**

సాక్షి

# ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

పాలకొల్లు(సెంట్రల్): స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ అటానమస్ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నయీ చేతన 3.0 లో భాగంగా జెండర్ బేస్డ్ కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ప్రిన్సిపాల్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తొలుత కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ సహకారంతో బాలికల విద్యపై అవగాహన కల్పించారు. అనంతరం ఉమెన్ పవర్ అండ్ అన్ స్టాపబుల్ ప్రోగ్రెస్ అంశంపై ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పి.శ్యామ్ కుమార్, ఆయుష్ వైద్యురాలు జీడీఎన్ మల్లీశ్వరి, డాక్టర్ గిరీష్

22/12/2024 | West Godavari(Narasapuram) |
Page : 9
Source : https://epaper.sakshi.com/

**Rangoli Competition**